ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 223 శుక్రవారం 31 - 07 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-


Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 223 Friday 31 - 07 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## విద్యకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- విద్యాశాఖకు నేనెందుకు రాజీనామా చేయాలి
- ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార బాధ్యత తాను తీసుకుంటానన్న సీఎం రేవంత్
- విద్యకోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధమని వెల్లడి
- ఏడాదికి 10 నుంచి 12 మంది టీచర్లను విదేశాలకు పంపిస్తామని స్పష్టీకరణ




**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 30 :** ఆర్థిక సమస్యలు వెనకబాటుతనానికి కారణం కావటం లేదని, కేవలం విద్య లేకపోవటమే కారణమవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఐదేళ్ల పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధికోసం కృషి చేయాలని ఉపాధ్యాయుల బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మండల స్థాయిలో పాఠశాలల సమస్యలను ఉపాధ్యాయ సంఘాలు డిసెంబర్ నాటికి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. 2034 వరకు తానే సీఎంగా ఉంటానన్న రేవంత్ రెడ్డి మధ్యతరగతి నుంచి వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను సీఎం అయ్యానని గుర్తుచేశారు. ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యా విధానాలు, పాఠశాలలు అవలంభిస్తున్న విధానాలను స్టడీ చేసి వచ్చిన ఉపాధ్యాయులతో - మిగతా 2 లో



## 'వందేమాతరం' దేవతల ఆరాధనను ప్రతిబింబిస్తుంది

- ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఒవైసీ
- పార్లమెంట్ ఉభయసభల ఆమోదం పొందిన వందేమాతరం
- జనగణమన పాడినప్పుడు దేశ వైవిధ్యం కళ్లముందు కదలాడుతుందన్న ఒవైసీ

**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 30 :** పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వందేమాతరం బిల్లు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీస్తోంది. - మిగతా 2 లో

## వర్షంతో పాటు ఆకాశం నుంచి చేపలు!



- మంచిర్యాల జిల్లాలో వింత
- మంచిర్యాల జిల్లా చెన్నూరులో భారీ వర్షానికి అరుదైన దృశ్యం
- వర్షపు నీటితో పాటు వీధుల్లోకి కొట్టుకొచ్చిన చిన్న చేపలు
- చేపలను పట్టుకునేందుకు పోటీపడిన స్థానికులు, యువకులు
- సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు

## వందేమాతరం బిల్లుకు లోక్ సభ ఆమోదం



- వందేమాతరం అవమానాన్ని నేరంగా పరిగణించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం
- జాతీయ గీతంతో సమానంగా వందేమాతరానికి చట్టపరమైన రక్షణ
- అవమానిస్తే మూడేళ్ల జైలు, జరిమానా విధించేలా కఠిన నిబంధనలు
- ఉభయ సభల ఆమోదంతో రాష్ట్రపతి పరిశీలనకు చేరనున్న బిల్లు

**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 30 :** జాతీయ గేయం వందేమాతరాన్ని అవమానించడం లేదా దాని గానానికి ఆటంకం కలిగించడాన్ని నేరంగా పరిగణించే కీలక బిల్లుకు లోక్‌సభ గురువారం ఆమోద ముద్ర వేసింది. జాతీయ గౌరవ పరిరక్షణ (సవరణ) బిల్లు, 2026ను ప్రతిపక్షాల నిరసనల మధ్య సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. నిన్న ఈ బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందింది. 1971 నాటి జాతీయ గౌరవ పరిరక్షణ చట్టానికి ఈ బిల్లు సవరణలు చేపడుతుంది. ఇప్పటివరకు జాతీయ జెండా, రాజ్యాంగం, జాతీయ గీతం 'జన గణ మన'కు మాత్రమే ఉన్న చట్టపరమైన రక్షణ ఇకపై వందేమాతరం గేయానికి కూడా వర్తించనుంది. నూతన నిబంధనల ప్రకారం, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా వందేమాతరం గానానికి ఆటంకం - మిగతా 2 లో

## రామమందిర ట్రస్ట్ తొలి కార్యదర్శిగా ఐఐటీ పూర్వ విద్యార్థి

- అక్రమాలు ఆగుతాయా అని ప్రతిపక్షాల ప్రశ్న
- రామమందిర ట్రస్ట్‌కు తొలి కార్యదర్శిగా జగదీశ్ అఫాలే
- విరాళాల అక్రమాలపై ప్రతిపక్షం ప్రశ్నలు
- చంపత్‌రాయ్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీత
- ట్రస్ట్ పునర్వ్యవస్థీకరణ అవసరమన్న కాంగ్రెస్



**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 30 :** అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు తొలి కార్యదర్శిగా ఐఐటీ బాంబే పూర్వ విద్యార్థి జగదీశ్ అఫాలేను నియమించారు. ఆలయ పరిపాలనతో పాటు ఆర్థిక లావాదేవీల్లోనూ - మిగతా 2 లో

## పంచాయతీ నిధుల పక్కదారిపై పూర్తి విచారణ జరపాలి


- కేంద్ర, రాష్ట్ర మంత్రులకు బండి సంజయ్ లేఖ
- పంచాయతీలకు కేంద్రం విడుదల చేస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారన్న బండి సంజయ్
- నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలన్న బండి సంజయ్



**వార్త సంధ్య, హైదరాబాద్, జులై 30 :** తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం విడుదల - మిగతా 2 లో

## ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు

- మళ్లీ భగ్గుమన్న ఉద్రిక్తతలు
- తమ సైనిక స్థావరాలపై దాడికి యత్నించిన ఇరాన్‌పై అమెరికా ప్రతీకారం
- ఇరాన్‌లోని పలు ప్రాంతాలపై అమెరికా సైన్యం వైమానిక దాడులు
- జోర్డాన్‌లోని యూఎస్ స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడిని తిప్పికొట్టినట్లు వెల్లడి
- దాడులను ధ్రువీకరించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- ఇరాన్‌పై నావికా దిగ్బంధనాన్ని కూడా కఠినతరం చేసిన అమెరికా




**వార్త సంధ్య,ఢిల్లీ, జులై 30 :** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. తమ సైనిక బలగాలపై ఇరాన్ దాడికి ప్రయత్నించిందన్న ఆరోపణలతో అమెరికా ప్రతీకార చర్యలకు దిగింది. ఇరాన్ లక్ష్యంగా కొత్త సైనిక దాడులను ప్రారంభించినట్లు ప్రకటించింది. కొన్ని నెలలుగా కొనసాగుతున్న సంఘర్షణలో ఇది మరో కీలక పరిణామం.అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి 8 గంటలకు ఇరాన్‌పై దాడులు - మిగతా 2 లో



## జైలు వద్ద జగన్, సీదిరి అప్పలరాజుల ములాఖత్ రద్దు

- శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న సీదిరి అప్పలరాజు
- ములాఖత్ లో కలిసేందుకు వెళ్లిన జగన్
- సాయంత్రం 5 గంటలు దాటడంతో అనుమతి నిరాకరించిన జైలు అధికారులు

**వార్త సంధ్య, శ్రీకాకుళం, జులై 30 :** రోడ్డు ప్రమాదం కేసులో అరెస్టయి శ్రీకాకుళం అంపోలు జైల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి - మిగతా 2 లో

## విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి



- అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశం
- విద్యుత్ శాఖకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని గొట్టిపాటి సూచన
- అదనపు సిబ్బందిని క్షేత్రస్థాయిలో నియమించాలని ఆదేశం
- విద్యుత్ నష్టాలు అరికట్టేందుకు భూగర్భలైన్లు వేస్తున్నామని మంత్రికి వివరించిన అధికారులు

**వార్త సంధ్య, అమరావతి, జులై 30 :** అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాపై ప్రత్యేక - మిగతా 2 లో

## ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్

- రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్
- గత ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయిందని వ్యాఖ్య
- త్వరలో ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు
- పరిశ్రమలు తేవడం మా బాధ్యత.. కష్టపడటం యువత బాధ్యత
- టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి లోకేష్



**వార్త సంధ్య, అమరావతి, జులై 30 :** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ప్రాధాన్యతగా మారిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ వంటి ప్రతిష్టాత్మక గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ, వారీ వంటి ప్రముఖ భారతీయ దిగ్గజ సంస్థల తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరిస్తున్నాయని ఆయన వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరు వద్ద టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) ఆధ్వర్యంలో రూ.5,350 కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే ఈ ఒక్క ఏడాదిలోనే ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందని, రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న విశ్వసనీయత వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు."రాష్ట్రంలో 2024 జూన్ లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండేది. - మిగతా 2 లో


## భూకబ్జార్లకు ఆటలు సాగకుండా అడ్డుకట్ట వేస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ బదిలీ చేయవద్దని స్పీక్ సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ గోపాల్ విద్యాసాగర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 30. :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ వచ్చిన తర్వాత నగర ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు తమ సంస్థ ప్రజల పక్షాన ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన తెలిపారు చెరువులు కుంటలు మాయం కాకుండా అనేక చర్యలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చేపట్టారని ఆయన అన్నారు హైకోర్టు తీర్పుతో కబ్జాదారులు ఆనందోత్సవాలు జరుగుతూ జరుపుకుంటున్నారని, ప్రజలకు మేలు జరుగుతుంటే బడా భూకబ్జా దారులు రంగనాథ్ బదిలీ చేయడానికి కుట్రలు పన్నుతున్నారని వారి ఆటలు సాగ వద్దని, హై కోర్ట్ తీర్పుకు తమ దగ్గర ఉన్న ఆధారాలతో రంగ నాథ్ ని బదిలీ చేయవద్దని కోరుతూ కోర్టులో కేసు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ప్రభుత్వానికి మంచి చేస్తున్న అధికారిని బదిలీ చేయాలని చూడడం చదువు కాదని ఆయన అన్నారు స్పీక్ సలహా దారు మన్నె సత్యనారాయణ మాట్లాడుతూ రంగనాథ్ విషయంలో భూ కబ్జాదారులు బదిలీ చేయడానికి కుట్రలు పన్నారని కోర్టుకు తప్పుడు నివేదికలి ఇచ్చి బదిలీ చేయడానికి రూపొందించారని ఆరోపించారు హైకోర్టు తీర్పుకు వాస్తవాలు తెలియజేస్తూ హైకోర్టులో కేసు వేయనున్నట్లు ఆయన తెలిపారు రాము మాట్లాడుతూ రంగనాథ్ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు రంగనాథ్ ను బదిలీ చేస్తారని భూ కబ్జాదారులు ఆనందోత్సాహాలతో ఉన్నారని చెప్పారు ఏది ఏమైనా న్యాయం జరిగిందంటే బాగా చేశారని చెరువులను కుంటలను బాగు చేశారని కబ్జాదారుల నుంచి కాపాడిన ఘనత రంగనాథ్ కమిషనర్ కి దక్కుతుందని ఆయన అన్నారు ఈ సమావేశంలో స్పీక్ సంస్థ నిర్వాహకులు ప్రసంగించారు

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై కబ్జాదారుల కుట్రలు

**బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 30. :** హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ పై రియల్ ఎస్టేట్ కబ్జాదారులు కుట్రలు చేస్తున్నారని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ ఆరోపించారు ప్రభుత్వ స్థలాలు చెరువులు రక్షించేందుకు ఆక్రమణదారులకు వ్యతిరేకంగా ప్రభుత్వ పక్షాన ధైర్యంగా పోరాడుతున్న ఏవి రంగనాథ పై కొంతమంది కబ్జా రియల్టర్లు కుట్రలు చేస్తున్నారని రవికుమార్ ఆరోపించారు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ స్థలాలు ఎన్నో చెరువులు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని రక్షించేందుకు రంగనాథ కృషి చేస్తున్నారని హైడ్రా వల్ల రియల్ ఎస్టేట్ మోసాలు కొంతమేరకు తగ్గాయని హైడ్రా లాంటి సంస్థలు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు

## కోమటిరెడ్డి బ్రదర్స్ వెంటనే క్షమాపణ చెప్పాలని బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ డాక్టర్ కదిరే కృష్ణ డిమాండ్ చేశారు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 30 :** గురువారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ పై కోమటిరెడ్డి బ్రదర్స్ విషపూరితమైన అణిచివేత అవమానకరమైన ధోరణి ప్రదర్శిస్తున్నారని, విషపూరితంగా వ్యవహరిస్తూ అప్రజాస్వామికంగా దాడి చేస్తూ చేయిస్తున్న తీరును బహుజన తీవ్రంగా ఖండిస్తుందని ఆయన డిమాండ్ చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గం లో శాసనసభ్యులుగా గెలిచిన మందుల సమయంలో చిన్నచూపు చూస్తూ ఆస్థానం గెలిచిన ప్రజాప్రతినిధులు అంటే లెక్కలేని తనం ఈ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డికి బ్రదర్స్ వ్యవహారంపై అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం మానుకోకపోతే ప్రజల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు తరాలు మారినా రెడ్డి వర్గంలో మార్పు రాకపోవడం సబబు కాదని ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజా గ్రహాన్ని చూడవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు సమాజానికి తప్పు డు సంకేతాలు వస్తాయని ప్రజాస్వామ్యంలో ఒక ప్రజా ప్రతినిధికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యులను మీరు ఎలా ట్రీట్ చేస్తారని ఆయన ప్రశ్నించారు కోమటిరెడ్డి బ్రదర్స్ తీరు మార్చుకోవాలని లేకుంటే రజాకార్ల మూమెంట్లో ఇసునూరు దొరలకు పట్టిన గతే వీరికిపడుతుందని ఆయన హెచ్చరించారు దళిత ప్రజా ప్రతినిధుల జోలికి వస్తే పతనం తప్పదని కోమటిరెడ్డి బ్రదర్స్ వెంటనే క్షమాపణ లు చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధిష్టానం కించపరుస్తున్నారని ఆయన అన్నారు తెలంగాణ బీసీ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వాసు కె యాదవ్ మాట్లాడుతూ బీసీల పట్ల కోమటిరెడ్డి బ్రదర్స్ కు గౌరవించే లక్షణం లేదని విమర్శించారు బిసి ప్రజా ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు నాగ నమోణి చెన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి బ్రదర్స్ పై కాంగ్రెస్ అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రి పదవి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ బీసీ నేత బయలు రాజేష్ ,ఝాన్సీ తదితరులు పాల్గొని ప్రసంగించారు

## ఆగస్టు 1 తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పొట్టి శ్రీరాములు ఏ ఇయర్ పోర్ట్ ను ప్రారంభిస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పుకోవడం సబబు కాదని ఆషాడ మాసంలో ఎలా ఎయిర్ పోర్టును ప్రారంభిస్తారని తెలుగు శక్తి నేత బి.వి. రాము ప్రశ్నించారు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) జూలై 30. :** సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు నార లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా ఎమ్మెల్యేలు భూములు కబ్జా చేస్తూ పరిపాలన చేస్తున్నారని ఆయన చెప్పారు ఒక ఎయిర్ పోర్ట్ ను ప్రారంభిస్తే ప్రధానమంత్రి ఆహ్వానం బలికి స్థానిక ఎమ్మెల్యే విస్మరించడం ఎంతవరకు ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు బిజెపి రాష్ట్ర నేతలు పిలవడం లేదని బిజెపి ప్రధానమంత్రి ఏవిధంగా ప్రారంభోత్సవానికి వస్తున్నారని ఆయన ప్రశ్నించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నేనే అభివృద్ధి చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని కూడా తానే అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడం ఎంతవరకు సబబుఅని ఆయన ప్రశ్నించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీరును అభివృద్ధి చేస్తున్నానని చెప్పడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు నార లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా పాలన చేస్తున్నారని ఆయన విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతవరకు అభివృద్ధి చేశారో తెలుసా అని ఆయన చెప్పారు.

## రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

**ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు**





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)జూలై 30:** రాష్ట్రంలో ఎగుమతుల వృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ఎగుమతిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతులకు అనుకూలమైన విధానాల అమలుపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సి.ఎస్. అధ్యక్షతన రాష్ట్ర ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పరిశ్రమలు, తయారీ (మ్యానుఫ్యాక్చరింగ్) యూనిట్లు, వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, హస్తకళలు, ఐటీ ఆధారిత సేవలు తదితర రంగాల ఎగుమతులను మరింత ప్రోత్సహించేందుకు అన్ని సంబంధిత శాఖలు సమ న్వయం తో పనిచేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఎగు మతుల ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మరింత ఊతమివ్వడంతో పాటు తెలంగాణను దేశంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.1,22,655 కోట్ల విలువైన ఎగుమతులు నమో దయ్యాయని అధికారులు సమావేశంలో తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, ఉద్యానవన పంటలు (హార్టికల్చర్), పౌల్ట్రీ ఉత్పత్తులు, వెజిటబుల్ సీడ్స్, రెడ్ చిల్లీ తదితర రంగాల్లో ఎగుమతులను గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు మరింతగా ఎగుమతి చేసేందుకు రాష్ట్రంలో అనుకూల వాతావరణం ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ అధికారులతో సమన్వయం పెంపొందించి రాష్ట్ర ఎగుమతుల వృద్ధికి మరింత కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో పర్యాటక, సంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ డా.జి.ముకుంద రెడ్డి, ఐటీ శాఖ సంయుక్త కార్యదర్శి అనుదీప్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, ఎగుమతుల ప్రోత్సాహక సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కుతోంది

**- రైతు, విద్యార్థి, వృద్ధుల వితంతువుల జీవితాలతో చెలగాటం**

**- మంథని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ధ్వజం**




**మంథని, జూలై 30 (వార్త సంధ్య) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనను పూర్తిగా విస్మరించి రైతులు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బీజేపీ మంథని పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్ మండిపడ్డారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అర్హులైన వేలాది మంది ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. గత ప్రభుత్వం రెండేళ్ల నిర్లక్ష్యం వల్ల, అలాగే ప్రస్తుత ప్రభుత్వం రెండున్నర ఏళ్ళ పాటు నిర్లక్ష్యం కారణంగా కొత్త పెన్షన్ దారులు నాలుగున్నర ఏళ్ళ కాలంగా అవస్థలు పడుతున్నట్లు అసహనం వ్యక్తం చేశారు. కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పటికీ మంజూరు కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల విన్నపాలు ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కావడంతో పేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అత్యంత కీలకమైన రైతు బీమా, రైతుబంధు వంటి పథకాల అమలులో కూడా ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోందని, రైతుల సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపించారు. ముఖ్యంగా ఎల్ఐసి కి రైతు బీమాకు సంబంధించిన డబ్బులు చెల్లించక పోవడంతో మరణించిన లక్షలాది మంది రైతులకు 5 లక్షల రూపాయల బీమా డబ్బులు ఇప్పటికీ అందలేదన్నారు. పంట నష్టాలు, ఆర్థిక ఇబ్బందులతో రైతులు సతమతమవుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని, రైతులు, విద్యార్థులు, వృద్ధులు, వితంతువులను కాంగ్రెస్ ప్రభుత్వం చులకనగా చూస్తోందని సామల అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కొత్త పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, రైతు బీమా, రైతుబంధు నిధులను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కాలయాపన చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజలతో కలిసి బీజేపీ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి**

**అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, రామగుండం, జులై 30 (వార్త సంధ్య) :** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలోని పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఆపదలో చిక్కుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు**

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు.ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని కమిషనరేట్ పరిధిలోని డ్యామ్‌లు, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఎవరూ అక్కడికి వెళ్లరాదని సూచించారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు శాఖ తరఫున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ సహకరించాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు,కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ల రాదు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో లేదా పాడైన నిర్మాణాల వద్ద ఆశ్రయం పొందరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తాకరాదు.ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు,నాలాలు, డ్యామ్‌లు, జలపాతాలు (వాటర్ ఫాల్స్) వద్దకు వెళ్లరాదు.చేపల వేట కోసం కూడా వెళ్లకూడదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్,ఆర్అండ్‌బీ, వైద్య శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ,వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న లేదా నీట మునిగిన ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా ఇరువైపులా బ్యారికేడ్లు,ప్లాస్టిక్ కోన్‌లు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులు, కుంటలు,అలుగులు, ప్రధానరహదారులపై ప్రవహిస్తున్న వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలీసు అధికారులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరద నీటి కారణంగా చెరువులు, కుంటలు నిండి కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.కాబట్టి నెమ్మదిగా, అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. కల్వర్టులు,చిన్న వంతెనలపై నీరు ప్రవహిస్తున్న సమయంలో వాహనాలతో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని హెచ్చరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని, పోలీసు సిబ్బంది 24 గంటల పాటు సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**


**రెడ్ అలర్ట్ నేపథ్యంలో వచ్చే 24 గంటలు అత్యంత కీలకం**

**ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి**

**చెరువులు, గోదావరి పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలి**

**ముంపుకు గురైన కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించాలి**

**జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జూలై 30 (వార్త సంధ్య ) :** గత 48 గంటలుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, రానున్న 24 గంటల పాటు రెడ్ అలర్ట్ నేపథ్యంలో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.గురువారం ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జిల్లాలోని ఒక్క చెరువు కూడా గండి పడకుండా లేదా తెగిపోకుండా సాగునీటి శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా సాగునీటి శాఖ అధికారి ఆధ్వర్యంలో లస్కర్లు, సహాయ ఇంజినీర్లు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండి పూర్తి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) చెరువులను పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలతో కలిసి నిరంతరం పరిశీలించాలని సూచించారు. చెరువుల్లో గండ్లు, నీటి పొంగిపొర్లడం లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించి అత్యవసర నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీట మునిగిన కాజ్‌వేలు, లోతట్టు రహదారులను వెంటనే రాకపోకలకు మూసివేయాలని, అలాంటి ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, జీపీవోలు, పోలీసు సిబ్బందిని మోహరించి ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వర్షాల వల్ల దెబ్బతిన్న తాగునీటి పైప్‌లైన్లను వెంటనే గుర్తించి అత్యవసర మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




తహసీల్దార్లు వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు, పశువుల నష్టం వంటి ఘటనలను వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిహార ప్రతిపాదనలు సిద్ధం చేసి ట్రెజరీకి పంపించి బాధితులకు త్వరితగతిన పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.రానున్న 24 గంటల పాటు రెడ్ అలర్ట్ కొనసాగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్‌పర్సన్లు తదితర స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నీట మునిగిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించి, అక్కడ ఆహారం, తాగునీరు, వసతి, తదితర అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు. అలాగే శిథిలావస్థలో ఉన్న పాత ఇళ్లను వెంటనే గుర్తించి వాటిలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) అధికారులు విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించి, దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థలను అత్యవసరంగా పునరుద్ధరించాలని మంత్రి ఆదేశించారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతాలు, సరిహద్దు మండలాలు, గ్రామాల్లో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, చేపల వేట, పశువులను మేపడం లేదా ఇతర ప్రమాదకర కార్యకలాపాల కోసం ఎవరూ నదిలోకి వెళ్లకుండా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న లేదా రాకపోకలకు అంతరాయం కలిగిన రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ ప్రధాన కార్యాలయాల్లోనే అందుబాటులో ఉండాలని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఏవైనా అత్యవసర సంఘటనలు జరిగిన వెంటనే జిల్లా కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏకధాటిగా వర్షాలు

**ఓపెన్ కాస్ట్ గనుల్లోకి చేరిన వరద నీరు , సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్**

**రామగుండంలో రెండు రోజులుగా కురుస్తున్న వానలు , గనుల్లో భారీగా చేరిన వరద నీరు**

**సింగరేణి 4 ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**



పెద్దపల్లి జిల్లా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రెండు రోజుల నుంచి ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. ఫలితంగా సింగరేణి సంస్థ నాలుగు ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. 4 ఉపరితల గనుల్లో రోజుకు వంద టన్నుల మేర బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఉపరితల గనుల్లో భారీగా వరద చేరడంతో భారీ యంత్రాలు యార్డుకే పరిమితమయ్యాయి. మంచిర్యాల, కుమురం భీం జిల్లాల్లోని ఓపెన్ కాస్ట్ గనుల్లో కురుస్తున్న వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగింది. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు కురిసిన ఎడతెరిపి లేని వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీనివల్ల మట్టిని తొలగించే పనులు, బొగ్గు ఉత్పత్తి రెండూ నిలిచిపోయాయి. గనులకు వెళ్లే దారులు బురదమయంగా మారి, రవాణాకు ఆటంకం ఏర్పడింది. షవల్స్, డంపర్లు సహా ఇతర భారీ యంత్రాలు యార్డులకే పరిమితమయ్యాయి. వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం : ఈ రెండు జిల్లాల్లోని మూడు ప్రాంతాల్లో మొత్తం ఐదు ఉపరితల గనులు ఉన్నాయి. బుధవారం ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవడంతో సుమారు 29,000 టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లింది. శ్రీరాంపూర్ ప్రాంతంలో 15,220 టన్నులు, బెల్లంపల్లిలో 7,400 టన్నులు, మందమర్రి ప్రాంతంలో 6,407 టన్నుల మేర ఉత్పత్తి నిలిచిపోయింది. గనుల నుంచి కొత్తగా బొగ్గును వెలికితీసే పనులు నిలిచిపోయినప్పటికీ, డంప్ యార్డుల్లో ముందుగానే నిల్వ ఉంచిన బొగ్గును రవాణా చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. నీటిని బయటకు పంపే ఏర్పాట్లు : ఉపరితల గనుల్లోని పని ప్రదేశాల్లో చేరిన వర్షపు నీటిని బయటకు పంపేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. వర్షాలు కొనసాగితే మరింత నీరు చేరే అవకాశం ఉందని భావించి, వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నీటిని నిరంతరాయంగా బయటకు పంపడానికి అధిక సామర్థ్యం గల మోటార్లను ఏర్పాటు చేశారు. వాహనాల రాకపోకలకు వీలుగా అంతర్గత రహదారులను సిద్ధం చేస్తున్నారు. అలాగే మట్టిని తొలగించే పనులు, బొగ్గు ఉత్పత్తిని వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓపెన్ కాస్ట్ గనుల వద్ద ఉన్న పరిస్థితుల గురించి సంస్థ డైరెక్టర్ ఆయా ప్రాంతాల అధికారులతో మాట్లాడి ఆరా తీస్తున్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూలి**

**అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100**

**లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, రామగుండం, జులై 30 (వార్త సంధ్య)** : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అత్య వసరమైతే తప్ప బయటకు రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి,మంచిర్యాల జోన్లలోని పోలీసు యం త్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఆపదలో చిక్కుకున్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమా లచారం అందించి పోలీసుల సహాయం పొందవచ్చని సూచించారు. అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు**

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని కమిషనరేట్ పరిధిలోని డ్యామ్‌లు, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని,సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ఎవరూ అక్కడికి వెళ్లరాదని సూచించారు. ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీసు శాఖ తరపున అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలు పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ సహకరించాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు,కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్ల రాదు. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో లేదా పాడైన నిర్మాణాల వద్ద ఆశ్రయం పొందరాదు. విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తాకరాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులు,నాలాలు, డ్యామ్‌లు, జలపాతాలు (వాటర్ ఫాల్స్) వద్దకు వెళ్లరాదు.చేపల వేట కోసం కూడా వెళ్లకూడదు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇంటి నుంచి బయటకు రావాలి. స్థానిక రెవెన్యూ, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్,ఆర్అండ్‌బీ, వైద్య శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ,వరదల కారణంగా రహదారులు దెబ్బతిన్న లేదా నీట మునిగిన ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా ఇరువైపులా బ్యారికేడ్లు,ప్లాస్టిక్ కోన్‌లు,హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెరువులు, కుంటలు,అలుగులు, ప్రధానరహదారులపై ప్రవహిస్తున్న వాగులు, వంకల వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పోలీసు అధికారులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరద నీటి కారణంగా చెరువులు, కుంటలు నిండి కట్టలు తెగిపోయే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనదారులు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలి. వర్షాల కారణంగా రహదారులు దెబ్బతినడం, గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.కాబట్టి నెమ్మదిగా, అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. కల్వర్టులు,చిన్న వంతెనలపై నీరు ప్రవహిస్తున్న సమయంలో వాహనాలతో వాటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించరాదని హెచ్చరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు, కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక శిక్షణ పొందిన 30 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని, పోలీసు సిబ్బంది 24 గంటల పాటు సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# రూ.1.25 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మహిళలకు రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలు**





**భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 30 (వార్త సంధ్య)** : రాష్ట్రంలో ఒక్క పేద కుటుంబం కూడా గుడిసెలో నివసించకుండా చూడడమే ప్రభుత్వ సంకల్పమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలంలో రూ.1.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి మంగయ్యబంజార, పొకలగూడెం, రావికంపాడు గ్రామాల్లో పర్యటించారు. అనంతరం పొకలగూడెంలో నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో మొత్తం 7 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, హైదరాబాద్‌కు ప్రత్యేకంగా లక్ష ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం భారీ అప్పులు మిగిల్చినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రెండేళ్లలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, తాజాగా మరో 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశామని చెప్పారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం రూ.70 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని వివరించారు. మంగయ్యబంజార గ్రామంలో రూ.45 లక్షలతో గ్రావెల్ రోడ్డు, కల్వర్టు, సీసీ రోడ్డు, రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 24 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పొకలగూడెంలో రూ.60 లక్షలతో నాలుగు సీసీ రోడ్ల పనులను ప్రారంభించి, ఇప్పటికే 77 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రావికంపాడులో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, మిగిలిన అభివృద్ధి పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ జగదీశ్వర ప్రసాద్, డీపీఓ అనూష, గృహనిర్మాణ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**ఈ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోండి , 7,437 పోస్టుల భర్తీకి 4 నోటిఫికేషన్లు జారీ**

**త్వరలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు అవకాశం**




రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. తెలంగాణ పోలీస్ నియామక మండలి పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి వేర్వేరుగా నాలుగు నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఎస్సై నుంచి కానిస్టేబుల్ వరకు వివిధ విభాగాల్లో నియామకాలు చేపట్టనుండగా, దరఖాస్తు తేదీలను త్వరలో ప్రకటిస్తామని బోర్డు తెలిపింది. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తెలంగాణ పోలీస్ శాఖలో మరోసారి కొలువుల సందడి మొదలైంది. 7,437 పోస్టుల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) బుధవారం రాత్రి నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీస్, అగ్నిమాపక, జైళ్లు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్) శాఖలకు సంబంధించి వేర్వేరుగా 4 ప్రకటనలు వెలువడ్డాయి. వీటిలో ఎస్సై, ఏఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు మొత్తంగా 7 వేలకు పైగా ఉన్నాయి. పోలీస్ ఉద్యోగాల అభ్యర్థులు మండలి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే దరఖాస్తుల స్వీకరణ తేదీని మాత్రం బోర్డు ఇంకా ప్రకటించలేదు. దరఖాస్తు ప్రొఫార్మాను త్వరలోనే వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నట్లు పోలీస్ ఉద్యోగాల నియామక మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాస రావు వెల్లడించారు. అభ్యర్థులు పీఎంటీ, పీఈటీ ప్రమాణాలు సరిగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తర్వాతే పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ ధ్రువీకరణ పత్రాలు సమకూర్చుకోండి ఆన్‌లైన్‌లో అప్లికేషన్ చేసే ముందే తెలంగాణలో స్థానికులైన అభ్యర్థులు కొన్ని సర్టిఫికెట్లను సమకూర్చుకోవాలని మండలి సూచించింది. బీసీ అభ్యర్థులు ఈ ఏడాది ఏప్రిల్ 1 తర్వాత తీసుకున్న నాన్ క్రీమీలేయర్ ధ్రువపత్రం సిద్ధం చేసుకోవాలి. అభ్యర్థులంతా 1 నుంచి 7 తరగతుల వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు లేదంటే రెసిడెన్సీ ధ్రువీకరణ పత్రం (రెండింటిలో ఏవి వర్తిస్తే అవి) రెడీగా ఉంచుకోవాలి. దివ్యాంగ, స్పోర్ట్స్ తదితర ప్రత్యేక కేటగిరీల కింద అర్హులైతే వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు దగ్గర పెట్టుకోవాలి. ఎస్సీ అభ్యర్థులు ఎస్సీ గ్రూప్-1, 2, 3 ఉపవర్గీకరణతో కూడిన తాజా కుల ధ్రువపత్రం పొంది ఉండాలి. ఎస్టీ అభ్యర్థులు తమ క్యాస్ట్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా బలహీనవర్గాలు) అభ్యర్థులు ఈ ఏడాది ఏప్రిల్ 1 తర్వాత ప్రభుత్వం నుంచి పొందిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌ను సిద్ధం చేసుకోవాలి. తెలంగాణలో 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఈ సర్టిఫికెట్లు సిద్ధం చేసుకోండి

**ఖాళీలు ఇలా**

ఎస్సై (సివిల్) - 148 ఎస్సై (ఏఆర్)-14 ఎస్సై (టీజీఎస్పీ) - 12 ఎస్సై (ఎస్ఏఆర్‌సీపీఎల్) - 3 ఏఎస్సై (ఫింగర్ ప్రింట్ బ్యూరో) - 23 కానిస్టేబుల్ కానిస్టేబుల్ (సివిల్) - 3,697 కానిస్టేబుల్ (ఏఆర్) -1052 ఎస్ఏఆర్‌సీపీఎల్ - 24 పీటీవో డ్రైవర్ - 20 కానిస్టేబుల్ మెకానిక్ -7 స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) - 44 అగ్నిమాపకశాఖ (ఫైర్), విపత్తు నిర్వాహణ స్టేషన్ ఫైర్ ఆఫీసర్: 39 ఫైర్ ఫైటర్: 751 జైళ్ల శాఖలో డిప్యూటీ జైలర్(పురుషులు): 14 డిప్యూటీ జైలర్(మహిళలు): 1 వార్డర్(పురుషులు): 196 వార్డర్(మహిళలు): 12 ప్రత్యేక రక్షణ దళం(ఎస్‌పీఎఫ్)లో ఎస్సై: 44 కానిస్టేబుల్: 1,380 దరఖాస్తు తేదీలను త్వరలో ప్రకటిస్తామని పోలీస్ నియామక మండలి తెలిపింది.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సి.ఎస్. ఆదేశం**







**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) జూలై 30:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మరో రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్. పి లతో సి.ఎస్ సంజయ్ జాజు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ సి.వీ ఆనంద్, అడిషనల్ డీజీ భగవత్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, గురువారం రాత్రి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున జిల్లాల్లో పోలీసు వివిధ శాఖలతో సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితు లను ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రధానంగా, ఆయా జిల్లాలో వాటర్ ఫాల్స్, ప్రమాదకర ప్రదేశాలు ఉన్న పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఇప్పటికే, ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని, అవసరమైనప్పుడు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఎల్.నినో ప్రభావం వల్ల సెప్టెంబర్ లోనూ వర్షపాతం తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొన్నందున వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా, కూరగాయలు పండిస్తే మార్కెట్ లో మంచి ధర ఉండడమే కాకుండా హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా కూడా కొనుగోలు చేయించడం జరుగుతుందని సి.ఎస్ అన్నారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో249 ప్రమాదకర జలాశయాలున్న పిక్-నిక్ స్పాట్స్ లను గుర్తించామని, మరో 167 పర్యాటక ప్రాంతాలను గుర్తించి భారీ వర్షాలు, వరదలున్న సమయంలో ఈ పర్యాటక ప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ శాఖ తగు చర్యలను చేపట్టిందని డీజీపీ సి.వీ ఆనంద్ వెల్లడించారు. 12 కంపెనీల ఎస్డిఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు.





# హాస్పిటల్స్ అనుమతులకు సింగిల్ విండో

**తమిళనాడు ప్రభుత్వ కీలక నిర్ణయం , తమిళనాడులో ఆసుపత్రుల ఏర్పాటుకు సింగిల్ విండో విధానం**

**ఏళ్ల తరబడి సాగే అనుమతుల ప్రక్రియకు స్వస్తి , సీఎం విజయ్ సమీక్ష తర్వాత ఉత్తర్వులు జారీకి రంగం సిద్ధం**

**లంచాల ఆరోపణలకు చెక్ పెట్టనున్న కొత్త ఫీజుల విధానం**



వైద్య ఆరోగ్య రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించే దిశగా తమిళనాడు ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం 'సింగిల్ విండో క్లియరెన్స్' (ఏకగవాక్ష) విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీనివల్ల ఏళ్ల తరబడి వివిధ ప్రభుత్వ శాఖల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, అనుమతుల ప్రక్రియ కేవలం కొన్ని నెలల్లోనే పూర్తి కానుంది. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ శుక్రవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశం అనంతరం దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ అయ్యే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో పారిశ్రామికంగా పురోగతి సాధిస్తున్న మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాల సరసన తమిళనాడు కూడా నిలవనుంది. ప్రస్తుత విధానంలో ఆసుపత్రి భవనాలు, ప్రాజెక్ట్ డిజైన్లకు అనుమతులు లభించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, కొన్ని సందర్భాల్లో రూ. 40-50 లక్షల వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

# సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో తప్పిన ప్రమాదం

**20 నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం**

**శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం**

**ఢిల్లీ నుంచి శంషాబాద్ చేరుకున్న ఇండిగో విమానానికి రాని క్లియరెన్స్**

**20 నిమిషాల పాటు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం**




హైదరాబాద్?లోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఢిల్లీ నుంచి హైదరాబాద్ బయల్దేరిన ఇండిగో (6ఐ717) విమానానికి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ల్యాండింగ్‌కు క్లియరెన్స్ రాలేదు. దాంతో ల్యాండింగ్ అవుతున్న సమయంలో విమానాన్ని పైలట్ తిరిగి టేకాఫ్ చేశాడు. 20 నిమిషాల పాటు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. బుధవారం రాత్రి 8:35 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. విమానంలో సీఎం రేవంత్ రెడ్డి సహా 229 మంది ప్రయాణికులు ఉన్నారు. అనంతరం విమానం సేఫ్‌గా ల్యాండింగ్ అవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.3 రోజులు ఢిల్లీలో బిజీ బిజీ : సోమవారం మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి అదే రోజు సాయంత్రం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నిర్వహించిన సమీక్షా సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్‌తో కలిసి హాజరయ్యారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం, సంస్థాగత వ్యవహారాలపై చేపడుతున్న కార్యక్రమాలు, సంఘటనా సృజన్ అభియాన్ అమలు, సంస్థాగత శిక్షణ కార్యక్రమాలు, పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.మంగళవారం ఉదయం పార్లమెంటుకు వెళ్లిన రేవంత్ రెడ్డి పార్టీకి సంబంధించిన పలువురు నేతలను, కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలకు చెందిన ఎంపీలతో ముచ్చటించారు. ఆ తర్వాత కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శివరాజ్‌సింగ్‌తో భేటీ అయ్యారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని, మిగతా రాష్ట్రాలకు రూ.వేల కోట్లు ఇచ్చినా తెలంగాణ తీసుకోలేదన్న విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 11.56 లక్షల మంది అర్హత కలిగిన పేదల కోసం గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణలో వ్యవసాయ సమస్యలు ఉపాధి హామీ నిధుల విడుదల, కొత్త పనులకు సంబంధిత శాఖ రాష్ట్ర మంత్రి ఇచ్చిన ప్రతిపాదనలపై కూడా చర్చించిన రేవంత్ రెడ్డి, ఎల్‌నినో వల్ల వర్షాలు లేకపోవడం, కరవు పరిస్థితులు, పంటల ఉత్పత్తి తగ్గుదల, రకరకాల వ్యవసాయ సమస్యలు ఉత్పన్నం అవుతున్నందున కేంద్రం నుంచి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించి అంచనా వేసేందుకు అధికారుల బృందాలను పంపి రాష్ట్రంలో పర్యటించాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం తన ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలోనే కేంద్ర బృందాలను పంపడంతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే సందర్భంలో హైడ్రాపై విపక్షాలు చేస్తున్న విమర్శలను ఖండించారు. కబ్జాలు చేసేవాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని, ఇకపై కూడా హైడ్రా కొనసాగుతుందని తేల్చి చెప్పారు. హైకోర్టు ఆదేశాలను పరిశీలించాక తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇకపై తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్య ఉండదని స్పష్టం చేశారు. అదే రోజు సాయంత్రం తనను కలిసిన స్కైరూట్ ఏరోస్పేస్ వ్యవస్థాపకులు పవన్ కుమార్ చందన, నాగభరత్‌లను సీఎం అభినందించారు. సాంకేతిక పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అనుకూలం అని వారికి చెప్పారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌కు : బుధవారం కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన రాష్ట్ర పార్టీ సమన్వయ కమిటీ భేటీకి తెలంగాణ నేతలతో కలిసి హాజరయ్యారు. అక్కడే పలువురు పార్టీ నేతలను కలుసుకున్న సీఎం, సాయంత్రం తిరిగి హైదరాబాద్ పయనం అయ్యారు. ఆ సందర్భంలోనే హైదరాబాద్ చేరుకున్న విమానానికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ల్యాండింగ్‌కు క్లియరెన్స్ లభించకపోవడంతో 20 నిమిషాల హైడ్రామా అనంతరం విమానం సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది.

# శరీరాన్ని నడిపించే కొలెస్ట్రాల్ !

## 'నూనె' వెనకున్న వాస్తవాలేంటో తెలుసా?

## "ఫిట్ హోగా భారత్" 30 రోజుల చాలెంజ్

## మీ బాడీ ఫిట్ కోసం పర్ఫెక్ట్ వేదిక!



"ఆహారం, మానసిక ఒత్తిడి" కొలెస్ట్రాల్ హెచ్చుతగ్గులను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. కొలెస్ట్రాల్ అనగానే నూనెలు అధికంగా వాడడమే అనుకుంటారు. కానీ, యంత్రాన్ని నడిపే ఇంధనం లాగా మన శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అవసరం కూడా అంతే ఉంటుంది. కొలెస్ట్రాల్ పై అవగాహన, చెడు కొలెస్ట్రాల్ ఎలా నియంత్రించుకోవాలి? అనే సందేహాలతో పాటు మీ ఆరోగ్యాన్ని, గుండె పనితీరును మరింత బలోపేతం చేసే కథనాలు, నిపుణుల సూచనల సమాహారమే "ఫిట్ హోగా భారత్".రోజురోజుకూ పెరుగుతున్న గుండెజబ్బుల నేపథ్యంలో "కొలెస్ట్రాల్" అనే పదం విస్తృతంగా చర్చనీయాంశమైంది. రక్తంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు సహా పలు ప్రమాదాలు పొంచి ఉందని వైద్యులు చెప్తుంటారు. ఈ నేపథ్యంలో కొలెస్ట్రాల్ అంటే ఏంటి? కొలెస్ట్రాల్ ఎన్ని రకాలు, కొలెస్ట్రాల్ పెరగడానికి కారణాలు, తగ్గించుకునే మార్గాలేమిటో ఇక్కడ తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ అంటే :

శరీరంలోని రక్త కణాల్లో ఉండే మైనం, కొవ్వు లాంటి పదార్థమే కొలెస్ట్రాల్. రక్తంలో ప్రధానంగా ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, హిమోగ్లోబిన్, ప్లాస్మా, కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీర భాగాలు పనిచేయడానికి రక్తం అవసరం ఉంటుంది. అందుకే ఇది శరీరంలో నిరంతరం ప్రవహిస్తుంది. మనం తీసుకునే ఆహారం ద్వారా కొలెస్ట్రాల్ ఉత్పత్తి అవుతుంది. దీనికి తోడు కాలేయం కూడా కొలెస్ట్రాల్ ఉత్పత్తి చేస్తుంది. ఇదంతా కూడా తిరిగి రక్తంలోకి చేరుతుంది.

### కొలెస్ట్రాల్ రకాలు! :

మంచి, చెడు కొలెస్ట్రాల్‌తో పాటు ట్రై గ్లిజరైడ్స్‌ను కలిపి కొలెస్ట్రాల్ అంటారనేది పూర్తి సారాంశం. రక్తాన్ని ప్రధానంగా హై డెన్సిటీ లిపోప్రొటీన్ (ఎఞూ), లో డెన్సిటీ లిపోప్రొటీన్ (ాఞూ) అని రెండు రకాలుగా వర్గీకరించారు. అధిక సాంద్రత కలిగిన ఎఞూ కొలెస్ట్రాల్ మంచిది, ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తక్కువ సాంద్రత కలిగిన ాఞూ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు సహా ఎన్నో ఆరోగ్య సమస్యలకు ఇదే కారణం. అత్యంత తక్కువ సాంద్రత, ట్రైగ్లిజరైడ్లను కలిగిన మరో లిపో ప్రొటీన్ ఱాఞూ. ఇది గుండె ధమనులలో వ్యర్థాలు నిల్వ చేస్తుంది.

### మంచి కొలెస్ట్రాల్ ఎలా ఉపయోగపడుతుందంటే! :

చెడు కొలెస్ట్రాల్‌ను లివర్ క్లీన్ చేస్తుంది. అందుకే శరీరంలోని వివిధ భాగాల్లో పేరుకున్న చెడు కొలెస్ట్రాల్ (ాఞూ)ను లివర్ దగ్గరికి తీసుకువెళ్లడంలో ఎఞూ సహకరిస్తుంది. ాఞూ క్వాంటిటీ ఎక్కువగా ఉంటే రక్తప్రసరణకు అడ్డంకిగా మారి గుండె రక్తం సరఫరా తగ్గిపోతుంది.

### అధిక కొలెస్ట్రాల్ లక్షణాలు ఎలా ఉంటాయంటే! :

చెడు కొలెస్ట్రాల్ (ాఞూ) పెరగడం కారణంగా శరీరం అనారోగ్యం బారిన పడుతుంది. ప్రధానంగా కనిపించే లక్షణాలు ఎలా ఉంటాయంటే!రక్తంలో కొలెస్ట్రాల్ పెరగడం వల్ల ప్రవాహం, వేగం తగ్గిపోతుంది. దీంతో గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. రక్తపోటు (హై బీపీ)కు దారి తీస్తుంది. గుండె పనితీరు మందగించి వేగంగా నడిచినా, పరిగెత్తినా ఆయాసం, గుండె దడ వస్తుంది.గుండె రక్తాన్ని శుద్ధి చేసి శరీర భాగాలకు సరఫరా చేస్తుంది కాబట్టి కొలెస్ట్రాల్ పెరగడం వల్ల రక్తం సరిగా అందక గుండెపై ఒత్తిడి పెరిగి నొప్పికి దారితీస్తుంది. ఈ కారణంగానే గుండె ఆగిపోయి ప్రాణాపాయం ఏర్పడుతుంది.

శరీరంపై ఏర్పడే గడ్డలు కూడా అధిక కొలెస్ట్రాల్ లక్షణాలే.అధిక కొలెస్ట్రాల్ వల్ల శ్వాస క్రియ రేటు కూడా మందగిస్తుంది. ఛాతీ మీద బరువుగా అనిపించడంతో పాటు ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉంటుంది.రక్త ప్రసరణ తగ్గిపోవడం వల్ల కాళ్లలో తిమ్మిర్లు ఏర్పడతాయి. మొద్దుబారినట్లుగా అనిపించి స్పర్శ తెలియకపోవడాన్ని చాలా సార్లు మనం గమనించే ఉంటాం.

### కొలెస్ట్రాల్ పెరగడానికి కారణాలు :

ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. వేళకు తినకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సేపు కూర్చుని పని చేయడం వంటివి శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా వైద్యులు పేర్కొంటున్నారు.ఆహారం విషయానికొస్తే ఆరుబయట తినుబండారాలు, వేపుళ్లు, జంక్ ఫుడ్, ప్రాసెసింగ్ ఫుడ్ తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రెడ్ మీట్, కొవ్వు, పాల ఉత్పత్తులు, చాక్లెట్, ప్రాసెస్ ఫుడ్ వల్ల ాఞూ పెరుగుతుంది. శారీరక శ్రమ లేకపోవడం, మద్యపానం, ధూమపానం అలవాట్లు ఈ సమస్య మరింత పెరిగేందుకు దోహదం చేస్తున్నాయి.మానసిక ఒత్తిడి, నిద్ర లేమి కారణంగానూ కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతున్నాయి. హార్మోన్ల సమతుల్యత, జీవక్రియ సజావుగా సాగడంలోనూ కీలక పాత్ర పోషించే నిద్ర లేకపోవడం వల్ల కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లు పెరుగుతున్నాయని వైద్యులు చెప్తున్నారు.కూల్ డ్రింక్స్, చిరుతిళ్లు, వైట్ బ్రెడ్ లాంటి రిఫైన్డ్ కార్బోహైడ్రేట్ పదార్థాలు మంచి కొలెస్ట్రాల్ తగ్గించేలా ఇన్సులిన్, ట్రైగ్లిజరైడ్ల ఉత్పత్తిని పెంచుతున్నాయి. ఇళ్లు, ఆఫీసుల్లో అదే పనిగా గంటల తరబడి కూర్చోవడం కూడా ప్రమాదకరమే. తద్వారా రక్తంలో కొవ్వు పదార్థాల విచ్ఛిన్నం తగ్గిపోయి హెచ్‌డీఎల్ కూడా తగ్గిపోతుంది. శరీర బరువు పెరుగుతుందంటే కొలెస్ట్రాల్ స్థాయి కూడా పెరుగుతుందని తెలుసుకోవాలి. అధిక శరీర బరువు బీపీ, షుగర్ రావడానికి మూలకారణం.

### వ్యాధులూ కారణమే! :

షుగర్ వ్యాధి, హైపోథైరాయిడిజం సమస్య వల్ల కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతున్నాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. శరీరంలో అధిక చక్కెర, థైరాయిడ్ గ్రంధి శరీరానికి అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేయలేని (హైపోథైరాయిడిజం) పరిస్థితిలోనూ కొలెస్ట్రాల్ పెరుగుతుందని చెప్తున్నారు.

### జన్యుపరమైన కారణాలు :

కుటుంబ హైపర్‌కొలెస్టెరోలేమియా (ఫీు) అనేది వారసత్వంగా సంక్రమిస్తుందని వైద్యులు చెప్తున్నారు. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడానికి ఇది కూడా కారణమే.


### కొలెస్ట్రాల్ ఇలా తగ్గించుకోవచ్చు :

కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతుందో తెలిస్తే దానిని తగ్గించుకోవడం చాలా ఈజీ. శారీరక శ్రమ లేకపోవడం, దీర్ఘకాలిక ఒత్తిడిని దూరం చేసుకోవడంతో పాటు ఆహారపు అలవాట్లు మార్చుకోవడం వల్ల కొలెస్ట్రాల్ సమస్యకు చెక్ పెట్టొచ్చు. వ్యాయామం, శారీరక శ్రమ తప్పనిసరి.రోజూ కనీస వ్యాయామం చేయడం వల్ల ఊబకాయం సమస్యకు చెక్ పెట్టడంతోపాటు శరీర బరువు అదుపులో ఉంటుంది. ఊబకాయం సమస్య ఉన్న వారిలో సహజంగా కొలెస్ట్రాల్ కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి బరువు తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలి.వ్యాయామం, క్రీడల్లో పాల్గొనడం లాంటి శారీరక శ్రమ వల్ల రక్తంలోకి మంచి కొవ్వు విడుదలై రక్తనాళాల్లో పోగుపడిన చెడు కొవ్వును కాలేయానికి చేరవేస్తుంది. దీంతో కాలేయం చెడు కొలెస్ట్రాల్‌ను విచ్ఛిన్నం చేస్తుంది. అందుకే పెద్దలు వారంలో 150 నిమిషాలు కనీస వ్యాయామం, లేదా 75 నిమిషాల తీవ్ర వ్యాయామం చేయాలని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ సిఫారసు చేసింది. వాకింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్ కూడా సాధన చేయొచ్చు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల కొలెస్ట్రాల్ సమస్య అదుపులో ఉంటుంది.రైస్ బ్రాన్ ఆయిల్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి సహాయపడుతుంది. రైస్ బ్రాన్ ఆయిల్‌లో ఒరైజనాల్ ఉంటుంది, ఇది గుండెకు మేలు చేస్తుంది. ఒరైజనాల్ టోకోఫెరోల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి.ఆహారంలో మార్పుల ద్వారా కొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవచ్చు అని ఎన్నో పరిశోధనలు నిరూపిస్తున్నాయి. జంక్ ఫుడ్స్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గించడంతో పాటు ఫైబర్ ఎక్కువగా ఉన్న పదార్థాలు తీసుకోవాలి. చిక్కుళ్లు, పప్పులు, శనగల వంటి ప్రొటీన్, ఓట్స్, బార్లీ వంటి ఫైబర్ పదార్థాలు ఎంచుకోవాలి. యాపిల్, బత్తాయి, నారింజ పండ్లతో పాటు బాదం, పిస్తా, పొద్దుతిరుగుడు, గుమ్మడి విత్తనాలు తరచూ తీసుకోవాలి.

### స్వచ్ఛమైన నెయ్యి :

సహజ పద్ధతుల్లో తయారు చేసిన నెయ్యి వాడకం వల్ల మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. నెయ్యిలో సమృద్ధిగా లభించే కంజుగేటెడ్ లినోలెయిక్ ఆమ్లం (సీఎల్ఏ) హెచ్‌డీఎల్ స్థాయిని పెంచుతుంది. పాలు మరిగించి తోడు పెట్టి పెరుగు మీగడ ద్వారా తీసిన నెయ్యి శ్రేష్ఠమైంది.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.


# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

### ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్ల పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

**ఇలా తీసుకోవాలి..**

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

**శిరోజాలు, ముఖానికి..**

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# దూసుకెళ్లిన ఐటీ ఇండెక్స్. రాణించి టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్ సీఎల



ఏఐ రాకతో భారత ఐటీ పరిశ్రమ తీవ్ర ఒత్తడిని ఎదుర్కొంటోంది. భారత ఐటీ కంపెనీలపై ప్రభావం పడుతోంది. ఇన్నీ ఆందోళనల మధ్య మంగళవారం ఐటీ సూచీ 3 శాతం పెరిగింది. జెఫరీస్ ఈ రంగాన్ని అండర్‌వెయిట్ నుంచి న్యూట్రల్ కు అప్‌గ్రేడ్ చేసిన తర్వాత, రెండు సెషన్లలో ఐటీ ఇండెక్స్ 6 శాతం పెరిగింది. బుధవారం ఫెడ్ తన విధాన నిర్ణయం వెలువరించనున్న నేపథ్యంలో ఈ లాభాలు నమోదయ్యాయి. ఆ రోజు ఫెడ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతుందని విస్తృతంగా అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉధృతి తగ్గడం, దెబ్బతిన్న భారతదేశపు ఐటీ రంగానికి తిరిగి నిలదొక్కుకోవడానికి అవకాశం కల్పిస్తోందని నెక్స్‌ఎడ్జ్ క్యాపిటల్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ గౌరవ్ కులశ్రేష్ఠ తెలిపారు. రుణ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మూలధన వ్యయం, పెట్టుబడిపై రాబడికి సంబంధించిన అనిశ్చితి పెరుగుతున్న భయాల కారణంగా తూర్పు ఆసియా టెక్నాలజీ కేంద్రాలలో తీవ్రమైన అమ్మకాలు జరుగుతున్నప్పటికీ, భారతదేశ టెక్నాలజీ సేవల రంగం అద్భుతమైన స్థితిస్థాపకతను ప్రదర్శించింది. దక్షిణ కొరియా, తైవాన్, జపాన్‌లలోని సెమీకండక్టర్ దిగ్గజాలు, హార్డ్‌వేర్ సరఫరాదారులు భారీ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటుండగా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్‌టెక్ వంటి ప్రధాన భారతీయ ఐటీ ఎగుమతిదారులు దూసుకెళ్లాయి. సూచీలో నాలుగు ప్రధాన ఐటీ స్టాక్‌లలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా రాణించాయి. టైమ్-ట్రాకింగ్ విధానంపై ఇన్ఫోసిస్‌కు భారీ షాక్.. రూ. 2 కోట్ల జరిమానా విధించిన ఫ్రెంచ్ కార్మిక సంస్థ.. తాజా ట్రేడింగ్ సెషన్‌లో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.5 శాతానికి పైగా పెరిగి, 30,500 మార్కు సమీపంలో ముగిసింది. గత కొన్ని నెలలుగా తీవ్రమైన పతనం తర్వాత ఈ సూచీ పుంజుకుంది. అత్యధిక లాభాలు ఆర్జించిన వాటిలో ంజూ 3 శాతనికి పైగా పెరగ్గా, ఆ తర్వాతి స్థానాల్లో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్ సీఎల్ టెక్ నిలిచాయి. ఈ జోరు కేవలం ప్రధాన కంపెనీలకే పరిమితం కాకుండా ఇతర సంస్థలకు కూడా విస్తరించింది. ఇందులో కోఫోర్జ్ దాదాపు 9 శాతం పెరగ్గా, ఎంఫసిస్ 4.5%కి పైగా, వతీంఱర్‌వత్ ాఎర్‌వఎం దాదాపు 4% మరియు వీఱఅస్‌తీవవ 3%కి పైగా పెరిగాయి. ప్రపంచ చిప్ తయారీదారులను, ఏఐ-కేంద్రీకృత టెక్నాలజీ సంస్థలను రికార్డు స్థాయి విలువలకు చేర్చిన ఏఐ మౌలిక సదుపాయాల విజృంభణలో భారతీయ ఐటీ కంపెనీలకు చెప్పుకోదగ్గ ప్రమేయం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రపంచ టెక్నాలజీ దిగ్గజాల వలె కాకుండా, భారతీయ ఐటీ కంపెనీలు ఏఐ చిప్‌ల తయారీ లేదా ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం కంటే, తమ ఆదాయంలో అధిక భాగాన్ని సాంప్రదాయ ఐటీ సేవలు, డిజిటల్ పరివర్తన, క్లౌడ్ మైగ్రేషన్, కన్సల్టింగ్, ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ నుంచి పొందుతున్నాయి. ఇప్పుడు భారత కంపెనీలు కూడా ఏఐపై దృష్టి సారిస్తున్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు. మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# అమెరికాలో 7 సంవత్సరాలు ఉంటే గ్రీన్ కార్డు. కీలక బిల్లు




డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత అక్కడ విదేశీయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హెచ్1బీ వీసాల ఫీజును భారీగా పెంచారు. కొత్త హెచ్-1బీ వీసాల జారీకి లక్ష డాలర్లు చెల్లించాలని స్పష్టం చేశారు. భారతీయ కరెన్సీ ప్రకారం రూ.84 లక్షలు. దీనిపై అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు అభ్యంతరం తెలిపింది. జూన్ 8న ఆ లక్ష డాలర్ల ఫీజు చట్టవిరుద్ధమని బోస్టన్‌లోని 1వ యూఎస్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్ తీర్పును యథాతథంగా కొనసాగించిందని రాయిటర్స్ తెలిపింది. తాజాగా హెచ్-1బీ వీసా, గ్రీన్‌కార్డ్ విషయంలో రిపబ్లికన్, డెమోక్రటిక్ సభ్యులు అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) భిన్నమైన ప్రతిపాదనలు చేశారు. హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని ఇటీవల రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో బిల్లు ప్రవేశపెట్టింది. తాజాగా డెమోక్రటిక్ సెనెటర్ అలెక్స్ పాడిల్లా దానికి భిన్నమైన ప్రతిపాదనలు తీసుకొచ్చారు. హెచ్-1బీ వీసాదారులు సహా అమెరికాలో 7 ఏళ్లుగా నివాసం ఉంటున్నవారు అక్కడ గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకొనేలా వీలు కల్పించాలని కోరారు. పాడిల్లా గత సంవత్సరం ఇమిగ్రేషన్ యాక్ట్ ఆఫ్ 1929లో వలస నిబంధనల పునరుద్ధరణ బిల్లును తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.ట్రంప్ కొత్త టారిఫ్ ప్రకటన.. ఫార్మా రంగానికి బిగ్ షాక్.. భారత ఫార్మా కంపెనీలపై ప్రభావం ఎలా ఉంటుందంటే.. వలసదారులే లక్ష్యంగా తీసుకువస్తోన్న కఠిన నిబంధనలకు కౌంటర్‌గా ఈ బిల్లులో పలు కీలక ప్రతిపాదనలు తీసుకొచ్చారు. అమెరికాలో ఏడు సంవత్సరాల పాటు నివసించినవారు శాశ్వత నివాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ బిల్లు ఉపయోగపడనుంది. అయితే వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు ఉండకూడదని నిబంధనలు పెట్టారు. కొద్ది రోజుల క్రితం రిపబ్లికన్ పార్టీ సభ్యుడు టిమ్ షీహీ సెనెట్‌లో ఓ బిల్లు ప్రవేశపెట్టారు. కొత్త హెచ్-1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని బిల్లులో పేర్కొన్నారు. ట్రంప్ యంత్రాంగం విధించిన లక్ష డాలర్ల ఫీజును చట్టబద్ధం చేయాలని సూచించారు. అమెరికన్ కార్మికుల హక్కులకు భంగం కలిగించేలా ఉన్న వీసాలను జారీ చేయకూడదని స్పష్టం చేశారు. అయితే చాలా మంది భారతీయులు అమెరికా కాకుండా యూరప్ దేశాలకు వెళ్తున్నారు. అమెరికాలో కఠిన నిబంధనలు ఉండడంతో భారతీయ విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# బలంగా పుంజుకున్న రూపాయి గత రెండు వారాల్లోనే అత్యంత గరిష్ట స్థాయికి భారత కరెన్సీ



అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా తగ్గడం.. దేశీయ కరెన్సీ పతనాన్ని అడ్డుకునేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లో నేరుగా జోక్యం చేసుకుంటుందనే అంచనాలు బలపడటంతో భారత రూపాయి మంగళవారం పుంజుకుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ గత రెండు వారాలలోనే అత్యంత గరిష్ట స్థాయికి చేరింది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య సానుకూల చర్చలు జరుగుతున్నాయని.. రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించిన తర్వాత బ్రెంట్ క్రూడ్ ధర 1 శాతం తగ్గి బ్యారెల్‌కు 87.3డాలర్లకి పడిపోయింది. దాదాపు ఐదు నెలలుగా సాగుతున్న ఈ యుద్ధ వాతావరణం భారతదేశం వంటి ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే దేశాల సరఫరా వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేసింది. అయితే ఉద్రిక్తతలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. గత వారం గణనీయంగా క్షీణించిన రూపాయి.. ఆ తర్వాత నుండి 1 శాతం కోలుకుని, గత సెషన్ ముగింపు 95.91తో పోలిస్తే డాలర్‌తో పోలిస్తే 95.70 వద్ద ట్రేడవుతోంది. ఆర్‌బీఐ తరఫున కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు డాలర్లను విక్రయిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది రూపాయి ఇప్పటివరకు 6.5 శాతం క్షీణించడంతో.. కరెన్సీ పతనాన్ని అరికట్టేందుకు కేంద్ర బ్యాంకు విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో తన జోక్యాన్ని పెంచింది. మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులకు అవసరమైన భారీ నిధుల వ్యయంపై భయాల వల్ల ఆసియా స్టాక్ మార్కెట్లు తీవ్ర నష్టాలను చవిచూశాయి. ఆసియా స్టాక్‌ల సూచీ ఏకంగా 3 శాతం పడిపోయింది. అయితే, గ్లోబల్ చిప్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలతో ప్రత్యక్ష సంబంధం తక్కువగా ఉండటం వల్ల భారతీయ ఈక్విటీ మార్కెట్లు పెద్దగా ప్రభావితం కాకుండా దాదాపు స్థిరంగా ముగిశాయి. రూ. 10, రూ. 20 ప్లాస్టిక్ నోట్ల ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. పేపర్ నోట్లు రద్దుపై కీలక ప్రకటన.. ప్రస్తుతం ఇన్వెస్టర్లందరి దృష్టి బుధవారం నాటి యూఎస్ ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం, ఫెడ్ ఛైర్ కెవిన్ వార్ష్ చేసే ప్రకటనలపైనే కేంద్రీకృతమై ఉంది. ఫెడ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం 40 శాతం వరకు ఉందని మార్కెట్లు భావిస్తున్నాయి. అయితే ఫెడ్ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తుందని అంచనా వేసిన గోల్డ్‌మన్ సాక్స్ విశ్లేషకులు.. రాబోయే రోజుల్లో వడ్డీ రేట్ల పెంపు సంభావ్యతను గతంలో ఉన్న 25 శాతం నుండి 35 శాతానికి సవరించడం గమనార్హం. ఆర్బీఐ ప్రవేశపెట్టిన ప్రత్యేక విదేశీ కరెన్సీ నాన్-రెసిడెంట్ డిపాజిట్ పథకం, విదేశీ వాణిజ్య రుణాలు స్వాప్ విండో ద్వారా భారత బ్యాంకులు జూలై మధ్య నాటికి సుమారు 20.7 బిలియన్ డాలర్ల విదేశీ నిధులను సమీకరించాయి. ఈ మూలధన ప్రవాహం రూపాయి 96.50 - 97.00 స్థాయి దాటి మరింత దిగజారకుండా రక్షణగా నిలిచింది. రికార్డు స్థాయి కనిష్టమైన 96.96 స్థాయిని తాకకుండా నిరోధించడానికి ఆర్బీఐ 96.55 - 96.60 పరిధిలో డాలర్లను విక్రయిస్తూ నిరంతరం మార్కెట్లో జోక్యం చేసుకుంటోంది. చారిత్రాత్మకంగా గడిచిన 18 ఏళ్లలో 13 సార్లు ఆగస్టు నెలలో రూపాయి బలహీనపడటం నమోదైంది. ప్రస్తుత భౌగోళిక-రాజకీయ పరిస్థితులు, చమురు ధరలలో వ్యత్యాసాల వల్ల రాబోయే వారాల్లో రూపాయిపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని విదేశీ మారకద్రవ్య విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# మొదటిసారి "కారు" కొంటున్నారా

## ఈ "6" విషయాలు తప్పక చెక్ చేసుకోండి

## "కారు" కొనే ఆలోచనలో ఉన్నారా

## ఇవి చెక్ చేసి తీసుకోవడం మంచిదంటున్న నిపుణులు




మనలో చాలా మందికి కొత్త కారు కొనాలే డ్రీమ్ ఉంటుంది. ఇందుకోసం సంపాదించే దాంట్లో నెల నెలా డబ్బులను పొదుపు చేసి మరీ కారును కొనుగోలు చేస్తుంటారు. అలాంటప్పుడు సరైన కారు ఎంచుకోకపోతే తర్వాత బాధ పడాల్సి ఉంటుంది. అందుకే, చాలా మందికి మొదటిసారి కారు కొనాలనుకున్నప్పుడు ఏ మోడల్ తీసుకోవాలి ఫీచర్లు ఎలా ఉండాలి మైలేజ్, సర్వీస్.. ఇలా ఎన్నో డౌట్స్ వస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే కారు కొనే ముందు ఈ ఆరు ముఖ్యమైన అంశాలను మాత్రం తప్పనిసరిగా చెక్ చేసి తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. మరి, ఆ విషయాలేంటి వాటి వల్ల కలిగే ఉపయోగాలేంటో ఇప్పుడు చూద్దాం.బడ్జెట మీరు కొత్తగా కారు తీసుకోవాలనుకుంటున్నప్పుడు ముందుగా బడ్జెట్ ఫిక్స్ చేసుకోవాలంటున్నారు నిపుణులు. అంటే, కారు కోసం ఎంత ఖర్చు చేయాలనుకుంటున్నారో ముందే ఒక అంచనా వేసుకోవాలి. చేతిలో తగినంత డబ్బు ఉందా లేదా లోన్ తీసుకోవాలా అనేది ముందుగానే డిసైడ్ అవ్వాలి. ఆన్‌లైన్‌లో కనిపించేది ఎక్స్ షోరూమ్ ధర మాత్రమే. అందుకే, మీ బడ్జెట్ ఆన్ రోడ్ ధరకు తగ్గట్లుగా ఉండాలి. ఇందులో ఆర్టీఓ ఫీజులు, ఇన్సూరెన్స్ లాంటివి కలిసి ఉంటాయని గుర్తుంచుకోవాలి.సరైన ఫ్యూయల్ ఆప్షన్ మొదటిసారి కారు కొనేవారు సరైన ఫ్యూయల్ ఆప్షన్ ఎంచుకోవడం కూడా ముఖ్యమంటున్నారు. మీ రోజువారీ ప్రయాణ అవసరాలకు తగ్గట్లుగా పెట్రోల్, డిజిల్, ఎలక్ట్రిక్ లేదా సీఎన్‌జీ ఎంచుకోవాలి. సిటీలో తిరిగేవారికి పెట్రోల్ కారు బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. రోజుకు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ప్రయాణిస్తే డిజిల్ లేదా సీఎన్‌జీ ఆప్షన్స్ వైపు వెళ్లొచ్చు. భవిష్యత్తు అవసరాలనూ దృష్టిలో పెట్టుకుంటే ఎలక్ట్రిక్ కార్లు మంచి ఎంపిక అని చెప్పుకోవచ్చుంటున్నారు.మీకు ఎలాంటి కారు కావాలి ఇండియన్ మార్కెట్‌లో ప్రధానంగా నాలుగు రకాల కార్లు అందుబాటులో ఉన్నాయి. హ్యాచ్‌బ్యాక్ ఇంట్లో పార్కింగ్ ప్లేస్ తక్కువగా ఉన్నా, సిటీ ట్రాఫిక్‌లో ఈజీగా నడపాలన్నా ఈ చిన్న కార్లు బెస్ట్ అంటున్నారు నిపుణులు. సెడాన లగ్జరీ ఫీల్, లగేజీ పెట్టుకోవడానికి ఎక్కువ బూట్ స్పేస్ కావాలనుకునేవారికి ఇది పర్ఫెక్ట్‌గా సరిపోతుందంటున్నారు. అంటే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్. గ్రౌండ్ క్లియరెన్స్ ఎక్కువగా ఉండి హైట్ ఎక్కువగా ఉండే కార్లు ఇవి. ఆఫ్ రోడింగ్‌తో పాటు సిటీ డ్రైవింగ్‌లో కూడా మంచి పర్ఫార్మెన్స్ ఇస్తాయి. ఇక ఫీఎం విషయానికొస్తే వీటిని మల్టీపర్పస్ వెహికల్స్ అని పిలుస్తారు. ఫ్యామిలీ మొత్తం హ్యాపీగా జర్నీ చేయాలనుకుంటే ఇవి బెస్ట్ ఆప్షన్‌గా చెప్పుకోవ్చచంటున్నారు. భార్య పేరు మీద "కారు" కొంటే - లోన్‌పై తక్కువ వడ్డీతో పాటు మరెన్నో బెనిఫిట్స్ ఇంజిన్ కెపాసిటీ కారు ఎంపికలో ఇంజిన్ కెపాసిటీ కూడా చాలా కీలకం. తక్కువ పవర్, చిన్న ఇంజిన్ ఉంటే ఎక్కువ మైలేజ్ ఇస్తుందని చాలా మంది అనుకుంటారు. కానీ, అది పూర్తిగా నిజం కాదు. తక్కువ కెపాసిటీ ఉన్న ఇంజిన్‌తో కారును వేగంగా నడిపితే ఇంజిన్‌పై ఒత్తిడి పెరిగి ఎక్కువ ఇంధనం ఖర్చవుతుంది. కాబట్టి, మీ అవసరాలు, మీ డ్రైవింగ్ స్టైల్‌కు సరిపోయేలా ఇంజిన్ పవర్‌ను సెలెక్ట్ చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు.ఆటో గేర్, మాన్యువల్ గేర్ మాన్యువల్ గేర్ అనేది డ్రైవింగ్ ఎంజాయ్ చేసేవాళ్లకు, బడ్జెట్ కొంత తక్కువగా ఉన్నవాళ్లకు బెస్ట్. ఇక్కడ క్లచ్, గేర్ డ్రైవ్ చేసేవాళు హ్యాండిల్ చేయాలి. ఆటోమేటిక్ వర్షన్ విషయానికొస్తే ట్రాఫిక్‌లో రోజూ నడపాల్సి వచ్చినా, డ్రైవింగ్ ఈజీగా సాగిపోవాలన్నా ఇలాంటి కార్లు తీసుకోవడం చాలా ఉత్తమమని చెబుతున్నారు. గేర్లు మార్చే పని, క్లచ్ తొక్కే ఇబ్బంది ఉండదు.సేఫ్టీ రేటింగ్ కారు ఎంపికలో సేఫ్టీ రేటింగ్ కూడా చాలా ముఖ్యమని సూచిస్తున్నారు నిపుణులు. కారు కొనేటప్పుడు అత్యంతమైన విషయం "కారు సేఫ్టీ". గ్లోబల్ ఎన్‌క్యాప్ లేదా భారత్ ఎన్‌క్యాప్ రేటింగ్స్‌లో మంచి స్టార్స్ ఉన్న కార్లను ఎంచుకోవడం చాలా ముఖ్యం. సాధారణంగా ఎక్కువ ఎయిర్ బ్యాగులు, కొలిజన్ అలర్ట్, అడాస్ లాంటి స్మార్ట్ ఫీచర్లు ఉండేలా చూసుకోవడం బెటర్ అంటున్నారు. చివరగా కారు కొనేముందు కచ్చితంగా టెస్ట్ డ్రైవ్ చేయాలి. ఆన్‌లైన్‌లో జెన్యూన్ రివ్యూస్ చూడాలి. ఆ తర్వాతే మీ అవసరాలకు ఏ కారు సరిపోతుందనేది నిర్ణయించుకుని దాన్ని కొనుగోలు చేయడం మంచిదంటున్నారు నిపుణులు.

# రూ.1 .5 లక్షల సోలార్ మోటర్ ను రూ.60 వేలకే సొంతం చేసుకోండి




కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు అనేక పథకాలు తీసుకొచ్చింది. పీఎం కిసాన్, తక్కువ వడ్డీకే రుణాలు, సబ్సిడీపై ఎరువులు, అలాగే సబ్సిడీపై సోలార్ పంపు సెట్లు కూడా అందిస్తోంది. ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో సౌరశక్తి ఆధారిత పంపు సెట్లు అందిస్తున్నారు. విద్యుత్ కోతల నేపథ్యంలో సోలార్ పంపు సెట్లు ఉపయోగం ఉంటుంది. సోలార్ పంపు సెట్ల వాడకం వల్ల విద్యుత్ తో అవసరం ఉండదు. అందుకే సబ్సిడీపై సోలార్ పంపు సెట్లు అందిస్తోంది.ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం కింద సోలార్ పంపుల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి భారీగా ఆర్థిక సాయం చేస్తున్నాయి. ఈ పథకంలో భాగంగా రైతులకు సాధారణంగా 60 శాతం వరకు సబ్సిడీ చెల్లిస్తుంది. అంతేకాకుండా 30 శాతం వరకు తక్కువ వడ్డీతో బ్యాంకు రుణాలు తీసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు. అన్నదాతలు 10 శాతం సొమ్ము చెల్లిస్తే సోలావ్ పంపు సెట్లను ఇంటికి తీసుకెళ్లొచ్చు. తీసుకున్న బ్యాంకు రుణాలు నెలనెలా తిరిగి పీఎం కిసాన్ డబ్బులు రావడం లేదా.. అయితే ఈ పని చేయండి.కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక నిబంధనల ప్రకారం చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నారు. హర్యానా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో సోలార్ పంపులపై ప్రత్యేక ప్రోత్సాహకాలు కూడా ఇస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలు, కొండ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం మరింత ఎక్కువ ఆర్థిక సహాయాన్ని చేస్తోంది. అయితే ఇక్కడ సోలార్ పంపు సెట్ల ధరలు భారీగానే ఉన్నాయి. సోలార్ పంపు సెట్లు ధరలు సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. 3 హెచ్పీ సోలార్ పంప్ సెట్ ధర దాదాపు రూ.1,50,000 నుంచి రూ.1,80,000 వరకు ఉంటుంది. దీనిపై ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ అందిస్తుంది. అంటే రూ.1,50, 000 గల సోలార్ పంపు సబ్సిడీ పోను.. రూ.60 వేల వరకు రైతు చెల్లించాల్సి ఉంటుంది. 5 హెచ్‌పీ సోలార్ పంపు అసలు ధర రూ.3 లక్షలకు పైగా ఉండవచ్చు. సబ్సిడీ పొందిన తర్వాత రైతులపై పడే భారం దాదాపు రూ.1,20,000 వేల వరకు ఉంటుంది. ాఖీ-ఖఖూఖఖీ పథకం ప్రయోజనం పొందేందుకు రైతులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం స్థానిక ఏఈఓ లేదా ఏఓను సంప్రదించవచ్చు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ 2026లో భారీ డిస్కౌంట్లు




ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ సేల్ 2026ను ప్రకటించింది. ఈ షాపింగ్ ఈవెంట్ ఆగస్టు 7న ప్రారంభం కానుంది. సేల్ లో వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టీవీలు, గృహోపకరణాలు, వేరబుల్స్, ఫర్నిచర్, ఇతర నిత్యావసర వస్తువులపై డిస్కౌంట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్లాట్‌ఫామ్ అర్హత గల కొనుగోళ్లపై బ్యాంక్ డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, నో-కాస్ట్ ఈఎంఐలను కూడా ఆఫర్ చేస్తోంది. అర్హత గల కస్టమర్లు ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై 10 శాతం తక్షణ డిస్కౌంట్‌ను పొందవచ్చు. అలాగే ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, ఈఎంఐ ఆప్షన్ల ద్వారా అదనపు ఆదా కూడా లభిస్తుంది.అమెజాన్ ఒక ప్రత్యేకమైన ప్రైస్ క్రాష్ స్టోర్‌ను కూడా ప్రమోట్ చేస్తోంది. ఇక్కడ సేల్ సమయంలో ఎంపిక చేసిన ఉత్పత్తులు పరిమిత కాలం పాటు తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయి. రాబోయే సేల్‌లో భాగంగా అమెజాన్ అనేక ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కేటగిరీలను ప్రదర్శించనుంది. కొనుగోలుదారులు ప్రముఖ బ్రాండ్‌ల స్మార్ట్‌ఫోన్‌లపై డీల్స్‌తో పాటు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, వైర్‌లెస్ ఇయర్‌బడ్స్‌పై డిస్కౌంట్లను ఆశించవచ్చు. ఆఫర్లు అందుకునే కేటగిరీలలో గేమింగ్ ఉత్పత్తులు, యాక్సెసరీలను కూడా ఈ ప్లాట్‌ఫామ్ హైలైట్ చేసింది. ఇరాన్‌కు లాస్ట్ ఛాన్స్.. భీకర దాడులకు ట్రంప్ బిగ్ స్కెచ్.. నీ పిల్ల బెదిరింపులకు భయపడాలా అంటూ ఇరాన్ కౌంటర్.. గ్రేట్ ఫ్రీడమ్ సేల్‌లో హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్, గృహోపకరణాలు కూడా ఉంటాయని కంపెనీ ప్రకటించింది. ప్రమోషనల్ పేజీలో స్మార్ట్ టీవీలు, ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, మైక్రోవేవ్ ఓవెన్లు, వాక్యూమ్ క్లీనర్లు వంటి ఉత్పత్తులు ఉన్నాయి. తమ గృహోపకరణాలను అప్‌గ్రేడ్ చేయాలనుకునే కస్టమర్‌లు ఈ ఈవెంట్ సమయంలో పలు బ్రాండ్‌లపై డిస్కౌంట్‌లను పొందవచ్చు. గాడ్జెట్‌లతో పాటు, ఫర్నిచర్, పరుపులు, వంటగది ఉపకరణాలు, గృహ మెరుగుదల ఉత్పత్తులపై కూడా అమెజాన్ ఆఫర్లను ప్లాన్ చేస్తోంది. ఈ సేల్ పేజీలో క్లీనింగ్ ఉపకరణాలు, స్టోరేజ్ సొల్యూషన్స్, ఇతర గృహావసరాలు వంటి కేటగిరీలు కూడా ఉన్నాయి. సేల్ డిస్కౌంట్‌లతో పాటు, అర్హత గల బ్యాంక్ కార్డులపై 10 శాతం ఇన్ స్టంట్ డిస్కౌంట్ ను అమెజాన్ అందిస్తోంది. ఎంపిక చేసిన ఉత్పత్తులపై ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్ ప్రమోషన్‌లు, నో-కాస్ట్ ఆప్షన్‌ల ద్వారా కూడా కస్టమర్‌లు అసలు ధరను తగ్గించుకోవచ్చు. ఖచ్చితమైన డిస్కౌంట్, చెల్లింపు ప్రయోజనాలు బ్యాంక్‌ను బట్టి మారుతూ ఉంటాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# హెచ్‌సీఎల్ సంచలనం ఐటీ ఉద్యోగులకు భవిష్యత్తు భద్రత





ఏఐ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా ఐటీ సేవల రంగం తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఒకప్పుడు కోట్లు ఖర్చుపెట్టి చేసే ప్రాజెక్టులకు ఇప్పుడు కొన్ని లక్షలు ఇవ్వడానికి కూడా కంపెనీలు వెనకాడుతున్నాయి.దీంతో కొత్త ప్రాజెక్టులు, ముఖ్యంగా పెద్ద డీల్స్ దక్కించుకోవడం పగటి కలలా మారింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, ప్రతి కంపెనీ తమ వ్యాపారాన్ని, ఆదాయాన్ని వృద్ధి పథంలో కొనసాగించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఇందులో భాగంగానే, టీసీఎస్, హెచ్‌సీఎల్ వంటి కంపెనీలు తమ సంప్రదాయ ఐటీ సేవలను దాటి, ఇండియాలో ఏర్పాటు చేసిన ఏఐ డేటా సెంటర్ల ద్వారా ఆదాయం పొందేందుకు కొత్త భాగస్వామ్యాలను కుదుర్చుకుంటున్నాయి. చీప్ నమూనాలతో పెను ముప్పు..జాగ్రత్తగా లేకుంటే భారీ నష్టం తప్పదంటున్న జెఫరీస్.. ఈ క్రమంలోనే, రోష్ని నాడార్, సి. విజయకుమార్ నేతృత్వంలోని హెచ్‌సీఎల్.. భారత ఐటీ సేవల రంగంలోనే తొలిసారిగా ఓ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. చిన్న, మధ్య తరహా సంస్థలకు ఐటీ సేవలు అందించేందుకు, వారిని తమ ప్రధాన కస్టమర్లుగా మార్చుకునే లక్ష్యంతో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. సాధారణంగా భారత ఐటీ కంపెనీలు 'ఫార్చ్యూన్ 500' కంపెనీలనే ప్రధాన లక్ష్యంగా చేసుకుంటాయి. కానీ హెచ్‌సీఎల్ మాత్రం అందుకు భిన్నంగా, ఎక్కువ మంది కస్టమర్లను, అదనపు ఆదాయాన్ని లక్ష్యంగా చేసుకుని చిన్న కంపెనీల వైపు చూస్తోంది. ఇందుకోసమే 'చీవశీ:ూ×' అనే ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించింది. భారత రాజధానిగా విశాఖ నగరం.. బెంగళూరు, ముంబైలకి బిగ్ సవాల్.. తాజా న్యూస్ ఏంటంటే.. ఈ విభాగం ఇకపై చిన్న, మధ్య తరహా సంస్థల అవసరాలకు తగినట్లుగా హెచ్‌సీఎల్ ఏఐ ప్లాట్‌ఫామ్, ఐటీ సేవలను ఉపయోగించుకోనుంది.




## రెండు భాగాలుగా అల్లు అర్జున్ 'రాకా'.. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నాడు?


టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-వరల్డ్ ప్రాజెక్ట్ 'రాకా' సినిమాకు సంబంధించి ఓ సరికొత్త వార్త ఫిలింనగర్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. అనౌన్స్‌మెంట్‌తోనే భారీ అంచనాలను రేకెత్తించిన ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. మీడియా కథనాల ప్రకారం, 'రాకా' చిత్రాన్ని మేకర్స్ సింగిల్ పార్ట్‌గా కాకుండా రెండు భారీ భాగాలుగా తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతేకాకుండా ఈ రెండు భాగాలను కలిపి ఏకంగా రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ రెండు భాగాలలోనూ ఇద్దరు స్టార్ హీరోయిన్లు అలరించనున్నారు. ఒక భాగంలో అల్లు అర్జున్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొణ్ నటిస్తుండగా, మరో భాగంలో టాలెంటెడ్ నటి మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఇక కథాంశం విషయానికొస్తే, అట్లీ ఈ చిత్రాన్ని అత్యంత వైవిధ్యంగా ప్లాన్ చేశారు. ఒక పార్ట్‌ను పూర్తిగా హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్ మరియు ఫాంటసీ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిస్తుండగా, మరో పార్ట్‌ను పూర్తిగా భిన్నమైన ఫ్యూచరిస్టిక్ ప్రపంచంలో నడిచేలా రూపొందిస్తున్నారట. ఇందులో హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే భాగంలో దీపికా పదుకొణ్ నటిస్తుందని తెలుస్తోంది. వీటితో పాటు ఈ చిత్రంలో బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ ఒక ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే అట్లీ దర్శకత్వంలో షారుఖ్ నటించిన 'జవాన్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించడంతో, ఈ చిత్రంలోనూ ఆయన నటిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు.



# గంగ యాక్షన్

గంగ రంగంలోకి దిగి, ఏ రేంజ్‌లో విలన్ల భరతం పట్టాడో తెలుసుకోవాలంటే 'భోగి' సినిమా చూడాల్సిందే. గంగ ఎవరంటే హీరో శర్వానంద్. సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రం క్లైమాక్స్‌ని ఇటీవల చిత్రీకరించారు. ఇందులో భాగంగా తెరకెక్కించిన భారీ యాక్షన్ షూట్‌లో శర్వానంద్, 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. 20 రోజులకు పైగా ఈ చిత్రీకరణ జరిగింది. ఈ యాక్షన్ సీక్వెన్స్‌ను స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ డిజైన్ చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్ కుమార్ మన్నె రూపొందించిన భారీ సెట్‌లో చిత్రీకరించారు. "ఈ షెడ్యూల్ కోసం మూడు నెలలు ప్రీ- ప్రొడక్షన్ పనులు నిర్వహించాం. ఈ యాక్షన్ ఎపిసోడ్ ప్రేక్షకుల ఒళ్లు జలదరించేలా చేస్తుంది. గంగ పాత్ర కోసం శర్వానంద్ ప్రతిరోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవాల్సి వచ్చేది. మేకప్ తొలగించడానికి గంట పట్టేది. ఈ పాత్ర కోసం శర్వా ట్రాన్స్‌ఫార్మ్ అయిన విధానం, ఆయన నటన, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలుస్తాయి. 1960 నేపథ్యంలో తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో ఈ కథ సాగుతుంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, భారీ యాక్షన్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చేలా ఉంటుంది" అని చిత్రబృందం పేర్కొంది. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్, కెమెరా: కిషోర్ కుమార్ అరోకియా, సమర్పణ: లక్ష్మి రాధామోహన్.

# గారాల తనయ సంపూర్ణ



వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని పాత్రల్ని పరిచయం చేస్తూ ప్రచార కార్యక్రమాల్ని ముమ్మరం చేశారు. ఇటీవలే చిట్టిబాబు పాత్రలో వెంకటేష్‌ను, స్వర్ణ పాత్రలో కథానాయిక శ్రీనిధిశెట్టిని పరిచయం చేసిన విషయం తెలిసిందే. బుధవారం 'సంపూర్ణ' పాత్రలో యువినా పార్థవిని ఇంట్రడ్యూస్ చేస్తూ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు, స్వర్ణ దంపతుల గారాల కూతురిగా సంపూర్ణ కనిపిస్తుందని.. అల్లరి, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన ఆమె పాత్ర నవ్వుల్ని పండిస్తుందని, కుటుంబంలో అనుకోని సంఘటనలకు కూడా కారణమవుతుందని మేకర్స్ తెలిపారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# పళ్లబురుసు పంచే వినోదం

తెలంగాణ గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'పళ్లబురుసు'. 'బలగం'ఫేమ్ సుధాకర్ రెడ్డి, మురళీధర్‌గౌడ్ ప్రధాన పాత్రధారులు. ఉదయ్‌చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం టీజర్‌ను హీరో నాగచైతన్య విడుదల చేశారు. వేపపుల్లతో పళ్లు తోముకుంటూ పొలాల వెంట నడుస్తూ పోతున్న పెద్దాయన సుధాకర్ రెడ్డిని చూసి గ్రామ యువకులు 'తాత.. ఇంకా పళ్లబురుసు తీయలే' అని అడగటం, మరో యువకుడు 'ఏం తాత.. మళ్ల యాప బురుసు పెట్టినవ్..' అంటూ ఆటపట్టించే సన్నివేశాలతో టీజర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. పల్లెటూరి మనుషులు, అక్కడి వాతావరణం, విచిత్రమైన పాత్రలతో ఆకట్టుకుంది. తెలంగాణ పల్లె నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ ఇదని, ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.